ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 18 మే, 2026 | పేజీలు :06

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ విద్య



# ఎప్ సెట్ ఫలితాల్లో ఆల్ఫోర్స్ చరిత్రాత్మక విజయం



**ప్రజాపక్షం/కరీంనగర్:** తెలంగాణ ఎప్‌సెట్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసి ఫలితాలలో ఆల్ఫోర్స్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి కరీంనగర్ చరిత్రలో కని విని ఎరుగని ర్యాంకులు సాధించారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి తెలిపారు. అల్ఫోర్స్ టైనీ టాట్స్ స్కూల్లో ఆదివారం ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను నరేందర్ రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. డి.రిత్విక్ (అగ్రికల్చర్ మరియు ఫార్మసి విభాగములో) 11వ ర్యాంకుతో అత్యున్నత స్థానంలో నిలవగా పి.చరణ్ (ఇంజనీరింగ్ విభాగములో) 22 వ ర్యాంకుతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. తరువాత సి. హెచ్. లక్ష్మి హసిని (ఇంజనీరింగ్ విభాగములో 74, నిదా (అ అండ్ ఫా ) 157, పి.అక్షయ (ఇ) 251, ఎల్. అర్యన్రావు (ఇ)252, మహ్మద్ హుసేన్ (అ అండ్ ఫా) 272, వి. రుచిత (అ అండ్ ఫా) 293, ఏ. నాగసింధు (ఇ) 330, బి. అభిఘ్న (ఇ) 430, వి సుహాసిని(ఇ) 439, వి శ్రేయస్ రెడ్డి (ఇ) 487, జై. నయన్ (అ&ఫా) 505, జి చైత్ర (ఇ) 506, బి.లిఖిత్సాయి (ఇ) 538, ఎల్. అనంతసాయి (అ అండ్ ఫా) 543, కె.అక్షిత (ఆ&ఫా) 555, జి. లాస్యరెడ్డి (ఇ) 614, జి హర్షిత (అ అండ్ ఫా) 637, టి .హర్షిత (అ అండ్ ఫా) 697, టీ .సహస్ర (ఇ)739, జె. జస్రిత్స సాయి (ఇ)745, డి. విశ్వతేజ (ఇ) 772, యమ్. సిరి మణి (అ అండ్ ఫా) 814, సయ్యద్ మలాజోద్దీన్ (అ అండ్ ఫా) 836, షరిన్పాతిమా (అ అండ్ ఫా) 898, కె. ధనుష్ (ఇ) 904, పి.చంధన(అ అండ్ ఫా) 905, యన్. జస్వంత్సాయి (అ అండ్ ఫా) 921, కె. అక్షయ (ఇ) 951, ఎల్. ప్రణయని(ఇ) 954, ఏన్. రత్నప్రకాశ్ (ఇ) 961, ర్యాంకులతో అల్ఫోర్స్ కు అఖండ విజయం అందించారని పేర్కొన్నారు. 32 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషం. 57 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 88 మంది విద్యార్థులు 3,000ల లోపు ర్యాంకులు, 127 మంది విద్యార్థులు 4000 ల లోపు 169 మంది విద్యార్థులు 5,000ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని ఈ సందర్భరముగా తెలియజేయుచున్నాను. తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం అల్ఫోర్స్ కు మాత్రమే సాధ్యమని ఈ ఫలితాలు తెలియజేయుచున్నాయి. ఇటీవల ప్రకటించిన ఐఐటీ (మెయిన్స్) ఫలితాలలోనూ అల్ఫోర్స్ చారిత్రాత్మక విజయం సాదించిందన్నారు. 450 మంది విద్యార్థులు ఐఐటీ (అడ్వాన్స్ )కు అర్హత సాదించడం అల్ఫోర్స్ మరో సంచలనమని, పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషి వల్ల అల్ఫోర్స్ఇంతటి ఘనవిజయాలు సాదించగలుగుతుందన్నారు. రాబోయే ఐఐటీ(అడ్వాన్స్), నీట్ ఫలితాలలో కూడ అల్ఫోర్స్ మహున్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ఎఫ్ సెట్ ఫలితాలలో ర్యాంకులు సాదించిన అల్ఫోర్స్ చిన్నారులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.







## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మణ్



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన నాగారం గ్రామ సర్పంచ్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టి వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియామకం చేసిన సందర్భంగా శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా తన నియామకానికి సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ సంగనభట్ల దినేష్ మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి , దోనూర్ సర్పంచ్ దాసరి పురుషోత్తం, కాంగ్రెస్ నాయకులు కొండపల్లి సుధాకర్, కట్ట భువనేశ్వర్, నరేష్, తదితరులు ఉన్నారు.

## కెజిబివి ఇంటర్ విద్యార్థిని స్టేట్ ర్యాంకర్

### సౌమ్యకు 25 వేల నగదు బహూకరణ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ {** భూపతిపూర్ కేజీబీవీ ఇంటర్ విద్యార్థిని స్టేట్ ర్యాంకర్ బట్టు సౌమ్యకు రాష్ట్రస్థాయి విద్యా విజయోత్సవాలలో భాగంగా రాష్ట్ర సలహాదారు కె కేశవరావు గచే25 వేల నగదు బహుకరణ చేశారు.మాచార్డ్ జూబ్లీహిల్స్, హైదరాబాద్ నందు ఘనంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి విద్యా విజయోత్సవాల్లో భాగంగా ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరంలో స్టేట్ ర్యాంకు సాధించినటువంటి పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థిని బట్టు సౌమ్యకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు కాలేజ్ & టెక్నికల్ ఎడ్యుకేషనల్ కమిషనర్ శ్రీ దేవసేన చేతుల మీదుగా 25 వేల నగదు బహుమతిని అందుకుంది. తాజాగా వెలువడిన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పరీక్షల్లో 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి సౌజన్య రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఈ విద్యార్థినిని రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహక బహుమతి అందజేసి సత్కరించింది. ఎస్. కవిత సిఆర్టి ఇంగ్లీష్ 100 శాతం ఎఫ్ఆర్ఎస్ (హాజరు) నమోదు చేసినందుకుగాను ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సౌమ్య స్టేట్ ర్యాంకు తీసుకువచ్చి తీసుకురావడం కేజీబీవీకి గర్వకారణమని, ఉపాధ్యాయుల సమిష్టి కృషి వలన ఇది సాధ్యమైనదని, సౌమ్యను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ చదువుల్లో రాణించాలని ఈ సందర్భంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఎం. స్వప్న సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# మిషన్ భగీరథ పైపు లీకేజీతో నీటి వృధా

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని గోదూరు వెళ్లే రహదారి వెంబడి డి 24 కెనాల్ బ్రిడ్జ్ సైడ్ వాల్ ప్రక్క సమీపంలో మిషన్ భగీరథ తాగునీటి పైపు లీకేజీ తీవ్ర సమస్యగా మారింది. గత కొద్ది రోజులుగా పైపు లీకేజీ తో భారీగా నీరు వృథాగా పారిపోతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.లీకేజీ కారణంగా పెద్ద గోతి ఏర్పడింది.ఆ గోతిలో నీరు నిల్వ ఉండటంతో పాటు చుట్టుపక్కల మట్టి, మురుగు పైపులలోకి చేరే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలకు సరఫరా అయ్యే తాగునీరు కలుషితమై తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభానికి ముందే ఈ సమస్యను పరిష్కరించకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉందని చెబుతున్నారు.లక్షల రూపాయల ప్రజాధనంతో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ పైపులైన్లు ఇలా నిర్లక్ష్యానికి గురవడం దారుణమని విమర్శిస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి పైపు లీకేజీని మరమ్మతు చేయ



డంతో పాటు గోతిని పూడ్చి ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో కోరుట్ల సోదరుల సంచలనం

ప్రజాపక్షం/కోరుట్ల: జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన 16వ జాతీయ స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో కోరుట్లకు చెందిన సోదరులు ఎండీ. ఖాజా సుభానుద్దీన్ , ఎండీ.ఖాజా ఆశీరుద్దీన్ ఇద్దరూ కాంస్య పతకాలు సాధించి జగిత్యాల జిల్లాకే కాకుండా తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచారు. ఎండీ.ఖాజా సుభానుద్దీన్ అండర్68 కేజీల విభాగంలో, అతని సోదరుడు ఎండీ ఖాజా ఆశీరుద్దీన్ అండర్29 కేజీల విభాగంలో కాంస్య పతకాలు సాధించి కోరుట్ల ఖ్యాతిని జాతీయ స్థాయిలో రెపరెపలాడించారు.గతంలో ఈ జాతీయ ఛాంపియన్‌షిప్ డెహ్రాడూన్, జార్ఖండ్ లలో జరగగా, ఈసారి మన తెలంగాణలోని జోగులాంబ గద్వాల వేదిక కావడం విశేషం. సొంత రాష్ట్రంలో జరిగిన పోటీల్లో ఒకే ఇంటి నుండి ఇద్దరు సోదరులు పతకాలు సాధించడం అరుదైన రికార్డు అని కోరుట్లకు చెందిన ప్రముఖులు అభినందించారు.మ జగిత్యాల జిల్లా అధికారులు వీరి ప్రతిభను గుర్తించి వీరికి జాతీయ స్థాయిలో భవిష్యత్తులో ఇంకా అనేక పథకాలు సా ధించేలా వీరికి సహాయం అందించాలని కోరారు.

## ప్రత్యేక వైద్య శిబిరాలు

ప్రజాపక్షం/మెట్‌పల్లి : ప్రజా పాలన – ప్రగతి నివేదిక కార్యక్రమంలోని 99 రోజుల కార్యాచరణలో భాగంగా మెట్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.తేదీ 18052026 నుండి 23052026 వరకు (ఆరు రోజుల పాటు) మెట్‌పల్లి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పట్టణ మహిళా సంఘాల సభ్యుల కుటుంబాల్లోని 15 నుండి 18 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ శిబిరాలను వైద్య ఆరోగ్య శాఖ మరియు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పట్టణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన బాలికలు, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయం

ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని సాతారం గ్రామంలో రేనీ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ చైర్మన్ బంగారు స్వామి ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం ఎంతో అభినందనీయమని గ్రామ సర్పంచ్ చెక్కపల్లి కిషన్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి 200 మంది కి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఆపరేషన్ అవసరమయ్యే వారికి ఆరోగ్యశ్రీ ద్వారా కరీంనగర్ రేనీ హాస్పిటల్‌లో ఉచితంగా ఆపరేషన్ చేస్తామని సూచించారు.ఈ కార్యక్రమంలో శివ, ఆస్పత్రి సిబ్బంది, జగన్ రెడ్డి, నరసయ్య మహేష్, ఉన్నారు.

## నాడు రైతులను ముంచిన వ్యక్తి నేడు రైతుసంఘానికి నాయకుడా?

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : నాడు నకిలీ విత్తనాలతో రైతులను ముంచిన వ్యక్తి నేడు రైతు సంఘానికి నాయకుడా అని సుల్తానాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు ధ్వజమెత్తారు.ఆదివారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు సుర శ్యామ్, తిప్పారపు దయాకర్, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, హనుమాల బాపూరావు లు మాట్లాడుతూ ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారంటీల అమలు 420 హామీలను తుంగలో తొక్కి పాలన కొనసాగిస్తున్నారని ఆ పాలనలో 6 గ్యారంటీల అమలు మరిచిపోయారని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రైతులకు ఏ సమస్య లేదని అన్ని అనుకూలంగా ఉన్నాయని ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులను నట్టేట ముంచుతున్నారని యూరియా కు సైతం చెప్పులు లైన్ లో పెట్టి క్యూ కట్టాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.



వీటికి తోడు రైతులు పండించిన ధాన్యాన్ని ఏ గ్రేడు ను సైతం కామన్ రకంగా చిత్రించి రైతులను దగా చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తల వద్ద జోకుతున్నారే తప్ప సామాన్య రైతులకు ఒక్కొక్కరు రోజుల తరబడి మార్కెట్లో ఉండాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఏ గ్రేడ్ రకాన్ని తీసుకువచ్చిన కామన్ గా కొనుగోలు చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని ఆరోపించారు. ఇది రైతులను మోసం చేయడమేనని అన్నారు. ఈ బిఆర్ఎస్ యువ నాయకులు,పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణ అభివృద్ధికి కృషి

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ : జగిత్యాల పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి పేర్కొన్నారు.జగిత్యాల వర్తక సంఘం ఆధ్వర్యములో వర్తక సంఘం భవనంలో వర్తక సంఘం నుండి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన సభ్యులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్లు కొండ అరుణ లక్ష్మణ్ ,సిరిపురం శ్రీలత శ్రీనివాస్,బొలుసాని శ్రీనివాస్ ,బోయినిపెల్లి ప్రశాంత్ రావు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుర శ్రీనివాస్,గోలి రమేష్ లను ఘనంగా సన్మానించారు.అనంతరం చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ వర్తక సంఘం నుండి ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన సభ్యులను అభినందిస్తూ, వ్యాపార వర్గాల సమస్యల పరి



ష్కారం మరియు పట్టణ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.వర్తక సంఘం సభ్యులు ప్రజా సేవలో ముందుండి సమాజ అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్,కార్యదర్శి పెద్ది శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కూలీ రేట్లు పెంచకుంటే మార్కెట్ స్తంభింపచేస్తాం

### కూలీ రేట్లు పెంచేంతవరకూ పోరాడుతాం
### శ్రమదోపిడీకి గురవుతున్న హమాలీలు

ప్రజాపక్షం/పెద్దపల్లి: గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో జరిగిన ఆందోళన లో ఎం ఎ గౌస్ హెచ్చరిక.గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో పని చేస్తున్న హమాలీ లకు కూలీ రేట్లు పెంచకుంటె మార్కెట్ ను స్తంభింప చేస్తామని కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్,గోదావరిఖని కూరగాయల మార్కెట్ కౌన్సిల్ అధ్యక్షులు ఎం ఎ గౌస్ హోల్ సేల్ వ్యాపారులను హెచ్చరించారు. ఆదివారం గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో జరిగిన ఆందోళన కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ హమాలీ లకు కూలీ రేట్లు పెంచాలని గత కొన్ని సంవత్సరాలుగా హోల్ సేల్ వ్యాపారులకు ఎన్నో సార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కూలీ రేట్లు పెంచకుండా వారిని శ్రమదోపిడికి గురిచేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయంలో హోల్ సేల్ వ్యాపారులు కూలీ రేట్లు పెంచకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, కొన్ని నెలల క్రితం కరీంనగర్ లోని లేబర్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా, డి.సి.ఎల్ వద్ద నెలన్నర క్రితం జరిగిన చర్చల్లో హోల్ సేల్ వ్యాపారులు ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని కూలీ రేట్ల పెంపు




విషయంలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారని, కానీ ఇంత వరకు అట్టి హామీ ని నిలబెట్టుకోకుండా నిర్లక్ష్యం వహిస్తూ కూలీ రేట్లు పెంచకుండా లక్షలాది రూపాయలు అక్రమంగా సంపాదిస్తూ హమాలీ లను శ్రమదోపిడి కి గురి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా హోల్ సేల్ వ్యాపారులు తమ మొండి వైఖరి ని విడనాడి కూలీ రేట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను కొనసాగించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య,రాంచందర్,జానీ మియా,గాలిపెల్లి సతీష్ తో పాటు హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత

ప్రజా పక్షం/సుల్తానాబాద్ : మన గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మన పిల్లలను చదివించి ప్రభుత్వ బడులను సంరక్షించడం మన అందరి బాధ్యతలని సుల్తానాబాద్ మండలంలోని మంచిరామి గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి అన్నారు. ఆదివారం సుల్తానాబాద్ మండలంలోని మంచిరామి గ్రామంలో మన ఊరు బస్తీ మన బడి కార్యక్రమం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట పేరుతో ఘనంగా నిర్వహించారు.బాలల చదువు భవితకు వెలుగు అనే నినాదంతో చేపట్టిన అవగాహన ర్యాలీలో గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులు,ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కలిసి విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రతి బాలబాలిక పాఠశాలకు హాజరై మంచి విద్యను అభ్యసించాలని సర్పంచ్ ఉప్పు లక్ష్మీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవార్ల దయతో గ్రామం సుభిక్షంగా ఉండాలి

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : గ్రామ దేవతలైన పోచమ్మ తల్లి ఎల్లమ్మ తల్లి అమ్మవార్ల దయతో గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ అమ్మవార్లను వేడుకున్నారు.ఆదివారం సుల్తానాబాద్ మండలం పరిధిలోని మంచరామి గ్రామంలో పోచమ్మ ,రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషమ్మ తల్లి అమ్మవారిని గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి రిటైర్డ్ ఐపీఎస్ అధికారి తిరుపతి ప్రత్యేకంగా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నగునూరి వెంకటలక్ష్మణ్, ఉపాధ్యక్షులు పూరేళ్ళ నరేష్, కోశాధికారి పురెల్ల శ్రీనివాస్‌తో పాటు కమిటీ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.బోనాల సందర్భంగా గ్రామంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

## 21వ సారి అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సుల్తానాబాద్ యువకుడు క్రాంతి

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ గాంధీ నగర కి చెందిన ఆశాడపు క్రాంతి కరెంటు డిపార్ట్మెంట్ లో బాధ్యతలు నిర్వహిస్తున్న సామాజిక సేవకుడు సుల్తానాబాద్ ప్రాంతవాసి ఆశాడపు క్రాంతి అత్యవసర సమయంలో 21వ సారి రక్తదానం చేసి తన సేవా భావాన్ని చాటారు.కరీంనగర్ పట్టణంలోని ఆర్కిడ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఓ మహిళకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎ పాజిటివ్ రక్తం అవసరం అని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ గాలిపెల్లి కుమార్ ని సంప్రదించగా సామాజిక సేవకుడు, శాశ్వత రక్తదాత ఆశాడపు క్రాంతి కి సమాచారం తెలుపగా క్రాంతి వెంటనే స్పందించి కరీంనగర్ కు వచ్చి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి 21వ సారి రక్తం ఇచ్చారు. రక్తం అవసరం ఉంది అనగానే వెనక ముందు ఏమా ఆలోచించకుండా క్రాంతి సమాచారం అందిన వెంటనే తన సంత ఖర్చులతో కరీంనగర్, హైదరాబాద్, పెద్దపల్లి వంటి ప్రదేశాలకి వెళ్లి రక్తదానం చేసిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి.అత్యవసర సమయంలో మానవత్వంతో 21వ సారి రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన క్రాంతి ని బ్లడ్ బ్యాంక్ సిబ్బంది,యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మరియు సభ్యులు,స్నేహితులు అభినందించారు.

## దివ్యాంగులకు ఉచిత వీల్‌చైర్ల పంపిణీ

ప్రజాపక్షం/కొడిమ్యాల: కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా వీల్‌చైర్లను పంపిణీ చేశారు.జిల్లా కన్వెనెంట్ అధ్యక్షుడు ఈదురు శ్రీనివాస్,ఉమెన్స్ జిల్లా అధ్యక్షురాలు ఈదురి వనిత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదారి మల్లేశం, ఉపసర్పంచ్ సంతోష్,మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు పర్లపల్లి ఏలియా,నాయకులు చిర్ర చింటు,అనుమండ్ల అజయ్,ప్రేమ్ సాగర్,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక మండల వాసులకు అరుదైన గౌరవం

**ప్రజాపక్షం/వీణవంక:** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లిలో అమ్మ ఫౌండేషన్ ద్వారా గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గాను వారిని గుర్తించి ఆదివారం లీడ్ ఫౌండేషన్ నర్సంపేట వారి 20వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షుడు గోనెల సమ్మన్న ముదిరాజ్, సభ్యులు దరిపెల్లి మురళి (మామిడాలపల్లి) ఇద్దరినీ లోటస్ పబ్లిక్ స్కూల్ నర్సంపేటలో లీడ్ ఫౌండేషన్ నిర్వాహకులు కాసుల శోభారాణి, రవికుమార్‌లు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ తాము చేస్తున్న కార్యక్రమాలను గుర్తించి సత్కరించిన లీడ్ ఫౌండేషన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు రెండు రాష్ట్రాల మరో గ్రంథాలయం ఉద్యమ కారుడు కందుకూరి రాము, కవి అన్వర్, ఎఫ్ఆర్‌వో రమేష్, నర్సంపేట, చొల్లేటి కృష్ణమాచార్యులు, అరికెపూడి రఘు, అడ్వకేట్, శశిరేఖ, బండారి రఘు, గోవవినోద్, ఆవుల అశోక్ తదితరులున్నారు.



## ఈత కోసం జెసిబితో కుంట తవ్వకం

**ప్రజాపక్షం/వీణవంక:** వేసవికాలం దృష్టిలో పెట్టుకుని మానేరు తీరంలో చిన్నపిల్లలు ఈత నేర్చుకోవడానికి, పెద్దలు స్నానాలు చేయడానికి వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్ జేసీబీతో కుంట తవ్వించారు. చుట్టుపక్కల గ్రామాల పిల్లలు సైతం అక్కడికి వచ్చి ఈత నేర్చుకుంటున్నారని , సాయంత్రం 6 గంటల వరకు చిన్నపిల్లలతో సందడిగా మారింది. వేసవి కాలంలో సేద తీరేందుకు జేసీబీతో కుంట తవ్వించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ అర్శం శ్రీనివాస్, వార్డు మెంబర్ కర్రె నాని, పాల్గొన్నారు.

## చురుగ్గా సాగుతున్న తహసీల్దార్ కార్యాలయ నిర్మాణ పనులు

**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు ప్రస్తుతం అత్యంత చురుగ్గా సాగుతున్నాయి.గత కొద్దిరోజుల క్రితం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఈ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ సమయంలో పనుల్లో జాప్యం జరగడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తూ, భవన నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. కలెక్టర్ జారీ చేసిన ఆదేశాల మేరకు అధికారులు, కాంట్రాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. త్వరలోనే ఈ నూతన భవనం అందుబాటులోకి రానుండటంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పెట్రోబాదుడు.. సామాన్యుడిపై గుదిబండ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** సామాన్యుడి పై దేశ వ్యాప్తంగా పెట్రోలు, డిజిల్ ధరలు అమాంతగా పెరగడంతో వాహనాదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ రాజన్న సిరిసిల్లా జిల్లా కార్యదర్శి వంగగిరిధర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం క్రూడాయిల్ పెరగడంతో 107 రూపాయలు ప్రస్తుతం ఉండగా అదికస్త 3.29 పైసలు పెట్రోలుపై, డిజిల్‌పై 3.14 పైసలు పెరిగింది. ఇందన ధరలు పెరగడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఇందన ధరలు బగ్గుమంటున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతుండటంతో ఒక్కసారిగా ధరలు పెంచడంతో వాహనదారులు తలలు పట్టుకుంటున్నారు.దేశమంతా ఆగమాగం చేయవద్దని సామాన్యుడు జీవన స్థితిగతులను అర్థం చేసుకుని మోదిప్రభుత్వం పునరాలోచించాలని గుర్తు చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంట ఉన్నారు.

## మెడికల్ షాపుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత కెమిస్టులు, డ్రగ్గిస్టుల పిలుపుమేరకు ఆదివారం రోజున గోదావరిఖని లో బందు పోస్టర్లు ఆవిష్కరించడం జరిగిందని, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మాదారి వినోద్ కుమార్,ప్రధాన కార్యదర్శి రాజేందర్ తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ ల పరిష్కారానికై ఈనెల 20న దేశవ్యాప్త మెడికల్ షాపుల బందును నిర్వహిస్తున్నామని, దీనికి పెద్ద పల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మెడికల్ షాపులు బంధు నిర్వహించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఆన్‌లైన్ మందుల అమ్మకాలు, నియంత్రణ లేకుండా ఆన్‌లైన్‌లో మందులు అమ్ముతున్నారనీ, డాక్టర్ చీటీ లేకుండా కూడా మందులు ఇస్తున్నారని, భారీ డిస్కౌంట్ల పేరిట కార్పొరేట్ కంపెనీలు, ఆన్‌లైన్ యాప్‌లు 3070% డిస్కౌంట్లు ఇవ్వడం వల్ల చిన్న మెడికల్ షాపులు నష్టపోతున్నాయనీ, కల్తీ ఔషధాలు నకిలీ,నాసిరకం మందులను నియంత్రించాలని,డాక్టర్ చీటీ దుర్వినియోగం చేస్తూ ఆన్‌లైన్‌లో ఒకే చీటీని పదేపదే వాడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలు మెడికల్ షాప్‌లో యజమానులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ బద్ధ సంస్థలను ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేస్తూ, తమ జేబు సంస్థలుగా తయారు చేస్తూ, ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ ఈ దేశాన్ని నియంతృత్వం వైపు మోడీ సర్కార్ తీసుకెళ్తుందని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం జిల్లా కార్యాలయం ముకుంద లాల్ మిశ్రా భవన్లో కామ్రేడ్ గుడికందుల సత్యం అధ్యక్షతన కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ''భారత రాజ్యాంగం– ఎదుర్కొంటున్న సవాళ్లు'' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే గొంతులను నొక్కుతూ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ,సంపన్న వర్గాల కొమ్ముకాస్తూ, దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకు దోచిపెడుతున్నారన్నారు. ఎలాంటి సంప్రదింపు లేకుండా ప్రత్యేక సమగ్ర సవరణ తెచ్చారని, ఇది ఏకపక్ష నిర్ణయం అన్నారు. పౌరసత్వానికి సంబంధించిన దరఖాస్తులు, డాక్యుమెంటరీ ఆధారాలు అవసరం అవుతాయని పేదవారు ఎక్కడినుండి తీసుకొస్తారు అని ప్రశ్నించారు. ఈ సెమినార్ లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకట్ రెడ్డి, గిట్ల ముకుంద రెడ్డి, సత్యం, శ్రీనివాస్, సుంకర సంపత్,ఎడ్ల రమేష్, నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, భోగేష్, సందేశ్, రాకేష్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ తరలించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** మున్సిపల్ ఎన్నికల్లో బిజెపికి మేయర్ పీఠం ఇస్తే నెల రోజుల్లో డంపింగ్ యార్డ్ ను తరలిస్తామని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ ప్రజలకు ఇచ్చిన మాటలు నీటి మాటలుగానే మిగిలిపోయాయని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం డంపింగ్ యార్డ్ సందర్శించారు. గత కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్ నగర ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య డంపింగ్ యార్డ్ అని, ఇది ఎండాకాలంలో చెత్త తగలబడి దట్టమైన పొగ వెదజల్లడం మూలంగా నగర ప్రజలు శ్వాసకోశ బాధిన పడుతున్నారని, వర్షాకాలంలో గుట్టలుగా ఉన్న చెత్త తడిచి దుర్వాసన వెదజల్లుతుందని దీని మూలంగా అలుగునూర్, అల్గాపురి కాలనీ, కట్టరాంపూర్, కోతి రాంపూర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ, లక్ష్మీ నగర్, గణేష్ నగర్ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బయోమైనింగ్ ద్వారా చెత్తను శుద్ధి చేస్తామని యంత్రాల కొనుగోలుకు 162 కోట్లు గుత్తేదారికి కట్టబెట్టారని పనులు పూర్తికాకుండానే కాంట్రాక్టర్ చేతులెత్తి వేశాడని ఆతనిపైన చర్యలు తీసుకోవడంలో నేటికీ అలసత్వం వహిస్తున్నారని అన్నారు. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బిజెపికి అధికారం ఇవ్వండి అన్నా, బిజెపికి ఓటు వేసి మేయర్ పదవి ఇవ్వండి అక్క ఒక్క నెలలో డంపింగ్ యార్డ్ అని తరలిస్తానని జనాలను మభ్యపెట్టి ఓట్లు వేసుకొని నేటికి డంపింగ్ యార్డ్ తరలించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నగర మేయర్ కోలగాని శ్రీనివాస్, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఇప్పటికైనా నగర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తక్షణమే డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ చూపి నగర ప్రజలకు ఇబ్బంది కలగకుండా డంపింగ్ యార్డ్ ను తరలించాలని లేదంటే నగర ప్రజలను ఐక్యం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు పున్నం రవి, నాయకులు కాంపల్లి అరవింద్, రాయికంటి శ్రీనివాస్,సన్నీ,రాకేష్ పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న కేంద్ర ప్రభుత్వం

**ప్రజాపక్షం/గంగాధర:** గత పది సంవత్సరాల నుంచి విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతోందని , 89 సార్లు పేపర్ లీకు అవ్వడం సిగ్గుచేటని, విద్యార్థి తల్లిదండ్రుల ఆశలను చంపుతున్నారని ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల సుమంత్ తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేసి (ఎన్‌టిఏ) ను రద్దు చేయాలని కోరారు. బిజెపి ప్రభుత్వం కేంద్ర మంత్రి ధ్రమేంద్ర ప్రాధాన్ వారి చొరవతోనే నీట్ స్కామ్ చేసి మధ్య తరగతి కుటుంబాలను ఎదుగుదలను అణగదొక్కాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బిజెపిని అధికారం నుంచి తొలగించి విద్యా సమస్య బాధలను తొలగించడమే తమ ఎజెండా అని తెలిపారు. ఎన్ఎస్‌యూఐ విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** కరీంనగర్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘాల అధ్యక్షులు, సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్ పాల్గొని మాట్లాడారు. గీత కుటుంబ సభ్యులను పోచమ్మ తల్లి ఆశీర్వదించాలని కోరారు. పోచమ్మ తల్లి బోనాల ఆద్వారా గ్రామ గౌడ సభ్యులంతా ఐక్యత చాటారని , పేద విద్యార్థులకు సహాయపడాలని, నిరుపేద గౌడ కులస్తులకు అండగా ఉండాలని కోరారు. బైండ్ల పూజారులు, డప్పు చప్పుళ్లతో ఆట పాటలతో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించారు. కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ మేకల వెంకటేష్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల శ్రీనివాస్, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి గోపగాని నవీన్ గౌడ్, కరీంనగర్ మండల అధ్యక్షుడు బూస శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు అంజయ్య గౌడ్, కత్తి మధుగౌడ్, గౌడ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విఓఎల సంఘటిత పోరాటం

**ప్రజాపక్షం/మానకొండూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ఐకెపీ వివోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐకెపి వివోఏ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సోమవారం యూనియన్ అధ్యక్షురాలు ఎరుకల పద్మ ఆధ్వర్యంలో మండలంలోని ఐకెపి వివోఏల సంఘటిత పోరాటానికి సిద్ధమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం వివోఏల శ్రమను దోపిడికి గురి చేస్తుందని, సెర్ప్ పరిధిలో 20 ఏళ్లుగా పని చేస్తున్న 18 వేల మంది వివోఏలకు కేవలం 5 వేల రూపాయల వేతనం ఇచ్చి ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుంటోందని, వివోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 20 వేల రూపాయలు అమలు చేయాలని, 58 జీవోను తక్షణమే రద్దు చేసి, పిఎఫ్, ఇఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించడంతో పాటు అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలన్న ప్రధాన డిమాండ్లతో, తమ హక్కులు సమస్యల పరిష్కార సాధనకై నిరవధిక సమ్మె చేయనున్నారు.

## చల్లూరు విద్యార్థి విష్ణుకు రూ.10 వేల నగదు బహుమతి

**ప్రజాపక్షం/వీణవంక:** జిల్లాస్థాయిలో కరీంనగర్ కలెక్టరేట్‌లో జరిగిన విద్యా వారోత్సవాల విజయోత్సవ సభలో పదిలో జిల్లా స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచిన జడ్పీహెచ్ఎస్ చల్లూరు పాఠశాలకు చెందిన ఇ.విష్ణును అడిషనల్ కలెక్టర్ విద్యాధికారి అశ్విని తానాజీ, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, ఇతర అధికారులు సత్కరించి పదివేల రూపాయల నగదు బహుమతిని అందించారు. విద్యార్థి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడంతో పాటు 30 మంది పైగా విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించి 100 శాతం ఫలితాలతో జడ్పీహెచ్ఎస్ చల్లూరు పాఠశాల సాధించడంపై అధికారులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు ..ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# నిర్మల్ డిపో 'టిఎంయు' నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షుడిగా కె.హన్మంతు..

### సెక్రటరీగా పి.నారాయణ



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** నిర్మల్ ఆర్‌టి.సి. డిపో తెలంగాణ మజ్దూర్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిలాబాద్ రీజియన్ తెలంగాణ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు ఈ.ఇ.ఆర్.కిషన్ మరియు రీజియన్ కార్యదర్శి ఆర్. గంగాధర్ల ప్రత్యక్ష పర్యవేక్షణలో, వారి ఆధ్వర్యంలో ఈ నూతన కమిటి ఎన్నిక ప్రక్రియ అధికారికంగా ముగిసింది. డిపో కార్మికుల హక్కుల రక్షణ, వారి సంక్షేమమే ప్రథమ ధ్యేయంగా పనిచేసేలా ఈ కమిటీలో నిబద్ధత గల పలువురు నాయకులకు బాధ్యతలను అప్పగించారు. రీజియన్ నాయకత్వం సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో కార్మికులందరూ ఏకతాటిపైకి వచ్చి నూతన నిర్వాహకులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ద్వారా నిర్మల్ డిపో తెలంగాణ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడిగా కె. హన్మంతు, డిపో సెక్రెటరీగా పి.నారాయణ ఎన్నికయ్యారు. వీరితోపాటు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బి.ముకుంద చారి, గ్యారేజ్ సెక్రెటరీగా నల్లా శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పి.శంకర్ బాధ్యతలు చేపట్టారు. కమిటీ చైర్మెన్‌గా ఎ.వి. రమణ, అసిస్టెంట్ సెక్రెటరీగా రాం ప్రసాద్, పబ్లిసిటీ సెక్రెటరీగా నాగ రాజు వర్మ నూతనంగా నియమితులయ్యారు. అలాగే జాయింట్ సెక్రెటరీగా ఏ. రాజెందర్, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్.ఆర్.గౌడ్ , కోశాధికారిగా ఎన్.ఎస్.రెడ్డి ఎన్నికై కార్యవర్గంలో కీలక స్థానాలను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నుకోబడిన నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, తమపై నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన రీజియన్ నాయకత్వానికి , డిపో కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిర్మా డిపోలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఆర్.టి.ఇసి. ఉద్యోగి , కార్మికుడి సంక్షేమం కొరకు తాము చిత్తశుద్ధితో, నిరంతరాయంగా సేవలు అందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. డిపో పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ఆర్.టి.సి. యాజమాన్యం దృష్టికి తీసుకెళ్ళి సకాలంలో పరిష్కరించేందుకు శ్రమిస్తామని వివరించారు. సంస్థ అభివృద్ధిలో కార్మికులను భాగస్వామ్యం చేస్తూనే, యూనియన్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉంటామని నూతన కమిటీ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిపోకు చెందిన పలువురు కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

## అంబేద్కర్ సంఘ అడహాక్ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం / ఖానాపూర్ :** ఖానాపూర్ పట్టణంలో ఆదివారం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఖానాపూర్ మండల అడహాక్ కమిటీ ఎన్నిక నిర్వహించిన అంబేద్కర్ సంఘ నాయకులు ఇందులో అంబేద్కర్ సంఘ మండల కన్వీనర్‌గా మేస సతీష్, కో కన్వీనర్ బొమ్మెన రాజ్ కుమార్, నిట్ట రవి, పట్టణ కమిటీ సభ్యులు గా చుక్కాల నరేష్, నేరెళ్ళ విక్రాంత్, గుడిమందుల శ్రీహరిలను ఎన్నుకోవడం జరిగింది. త్వరలోనే ఖానాపూర్ మండలంలో ని అన్ని గ్రామాలలో గ్రామ కమిటీల ఎన్నికలు పూర్తి చేసి అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సీనియర్ నాయకులు ద్యాతి రాజేశ్వర్, జన్నారం శంకర్, నేత శ్యాం, దాసరి శ్రీనివాస్, దాసరి రాజన్న, మ్యాదరి రాజేశ్వర్, దాసరి రాజేశ్వర్, లింగేష్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక లారీ పట్టివేత



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** వేల్పూర్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇసుక లోడ్‌తో వెళుతున్న టిఎస్16టి1429 నెంబర్ గల లారీ డ్రైవర్ అయిన బాలాజీని ఇసుకకు సంబంధించి పత్రాలు చూపించాల్సిందిగా అడగగా పత్రాలు ఏమి లేవని తెలిపాడు. దవాగు నుంచి అక్రమంగా తీసుకవస్తున్నామని తెలపగా పంచనామా చేసి బాలాజీ లారీ యజమాని రాజేశ్వర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## స్నేహబంధం ఉన్నతమైనది,సిల్వర్ జూబ్లీలో విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/బాల్కొండ :** మండలంలోని వన్నెల్(బి) జడ్పీహెచ్‌ఎస్‌లో 20012002 లో 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆదివారం పడిగెల్ గురడిరెడ్డి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ అన్ని బంధాల కంటే స్నేహబంధం ఉన్నతమైనదని, స్నేహితులు ఒకరికొకరు సహకరించుకుని ముందుకెళ్లడం అభినందనీయమన్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న స్నేహితులకు సహకరించాలని ఇన్ని రోజుల తర్వాత స్నేహితులందరూ ఒకే దగ్గర కలవడం మరిచిపోని అనుభూతులను కలిగించమని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి సహకరించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఒడ్డెన్న, సురేష్, రాజేశ్వర్, నర్సయ్య, మహేందర్, రాంచందర్, మనోహర్, మిత్రబృందం పాల్గొన్నారు.



## ఇంటింటికి జనగణన



**ప్రజాపక్షం/బాల్కొండ :** మండలంలోని కిసాన్‌నగర్ గ్రామంలో ఇళ్ల గణనను క్షేత్రస్థాయిలో చేసినట్లు ఎంఈఓ బట్టు రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి పర్యవేక్షణ చేశారు. ప్రతి ఇల్లు, కుటుంబాల వివరాల నమోదు, మొబైల్ యాప్‌ల పనితీరు, గణకులు ఎన్యుమరేటర్లు, నిబంధనల ప్రకారం పని చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. మ్యాపింగ్, బ్లాక్స్, చార్జ్ ఆఫీసర్లు తమ పరిధిలోని ఇళ్లను బ్లాక్‌లు సరిగ్గా విభజించారో లేదో పరిశీలించారు. ఇళ్ల గణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి ఇంటిని ఖచ్చితంగా లెక్కించేలా చూడాలని సిబ్బంది సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రామరాజుగౌడ్, సూపర్‌వైజర్లు సాయన్న, ఎన్యుమరేటర్లు కీర్తి, రమాదేవి, రాజేందర్ పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ వాహనంలో అర్బన్ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం / నిజామాబాధ్ అర్బన్ :** భారతదేశం 85 శాతం పెట్రోల్ డీజిల్‌లను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని ఇరాన్ అమెరికా ఇజ్రాయిల్ యుద్ధం వల్ల రానున్న ఆర్థిక మాంధ్యాన్ని ముందుగానే అంచనా వేసి ప్రధాని మోదీ బంగారం, పెట్రోల్, డీజిల్, వంట నూనె తదితర వాటిని ఆదా చేయాలని పిలుపు ఇచ్చారని అందుకు ప్రతి ఒక వ్యక్తి పొదుపు నియమంగా పాటించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఆదివారం అర్బన్ ఎమ్మెల్యే పలు కార్యక్రమాలకు ఎలక్ట్రిక్ వాహనంలో హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపు మేరకు పెట్రోల్, డీజిల్ ఆదా చేయాలనే ఉద్దేశంతో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఈవి లో ప్రయాణించారు. కావున ప్రతి ఒక్కరు మోదీ పిలుపును పాటిస్తూ ముందుకెళ్ళాలని అన్నారు.



## నిజామాబాద్, వరంగల్ మధ్య కొత్త డీలక్స్ బస్సుల సేవలు ప్రారంభం

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ప్రయాణికుల సౌకర్యార్థం టిఎస్ఆర్‌టిసి ఆధ్వర్యంలో నిజామాబాద్ నుండి వరంగల్ వరకు అలాగే వరంగల్ నుండి నిజామాబాద్ వరకు మొత్తం 50 డీలక్స్ ట్రిప్పులను ప్రవేశపెట్టినట్టు నిజామాబాద్ రిజినల్ మేనేజర్ టి. జ్యోత్స్న తెలిపారు. ఈ బస్సులు ఉదయం 3.30 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రతి 20 నిమిషాలకు ఒకటి చొప్పున నడుస్తాయని వెల్లడించారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన, వేగవంతమైన సేవలను అందించేందుకు ఈ ప్రత్యేక షెడ్యూల్‌ను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని సురక్షితంగా ప్రయాణించాలని కోరారు.



## నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరు

### లో వోల్టేజ్ సమస్యకు

### త్వరలో పరిష్కారంగ్రామ ప్రజల్లో హర్షం

**ప్రజాపక్షం /సిర్పూర్ (టి) :** సిర్పూర్ (టి) మండలంలోని చింతకుంట గ్రామంలో నూతన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయనున్నట్లు సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ ఏర్పాటుతో చింతకుంటతో పాటు చుంచుపల్లి, హీరాపూర్, భూపాలపట్నం,కేశవపట్నం మరియు ఆచెల్లి తదితర గ్రామాలలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ఈ సందర్భంగా అచ్చల గ్రామ సర్పంచ్ రజిని, మహేష్ మాట్లాడుతూ ప్రస్తుతం ఈ గ్రామాలలో విద్యుత్ ఒత్తిడి తక్కువగా ఉండటంతో గృహ వినియోగదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ బోర్లు, గృహోపకరణాలు సక్రమంగా పనిచేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు ద్వారా విద్యుత్ సరఫరా మెరుగుపడి గ్రామాలకు నాణ్యమైన విద్యుత్ అందనున్నట్లు వారు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ మంజూరుపై అచ్చల గ్రామ సర్పంచ్ రజిని,మహేష్‌తో పాటు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ బాబుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ఈ సబ్‌స్టేషన్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొంటూ, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## అసత్యప్రచారాలు చేస్తున్న వారిపై పరువునష్టం దావా వేస్తా

### బిజెపి నాయకుడు బుస్సాపూర్ శంకర్

**ప్రజాపక్షం/నిజామాబాద్:** మిర్యాల్కర్ గీత నాపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, అసత్య ప్రచారం వారిపై పరువు నష్టం దావా వేస్తానని బీజేపీ నాయకులు బుస్సాపూర్ శంకర్ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. మిర్యాల్కర్ గీత ఇన్‌స్టాగ్రామ్ టికెట్ ఇప్పించుటకు లక్షా 50 వేలు తీసుకున్నానని అసత్య ప్రచారాలు చేస్తుందన్నారు. అందుకు ఆమె పై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ముందుకెళుతానన్నారు. నేను రాజకీయంగా ఎదుగుతున్నందుకు నాపై గిట్టని వారు ఆమెతో చేయించారని ఆమె వెనకాల ఎవరో ఉన్నారని వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటానన్నారు. అంతేగాకుండా ఇటువంటి అసత్య ప్రచారాలతో మానసికంగా, శారీరకంగా, వ్యాపార పరంగా, కుటుంబపరంగా నష్టం వాటిల్లుతుందన్నారు. ఇటువంటి అసత్యప్రచారాలను నమ్మవద్దన్నారు.

## ఎల్‌ఓసీ అందజేత

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** భీమ్‌గల్ మండల కేంద్రానికి చెందిన తీట్ల అంకిత్ తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చేరగా ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా వైద్యసాయం కోసం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిముత్యాల సునీల్‌కుమార్‌ను సంప్రదించగా సిఎం సహాయనిధి నుండి రూ.250000 ఎల్‌ఓసీని అందించామన్నారు. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్‌కుమార్‌కు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ధాబా హోటల్..
## యజమానిపై కేసు నమోదు



ప్రజాపక్షం/పిట్లం: పిట్లం మండలంలోని గద్దగుండుతాండా వెళ్ళే రహదారిలో 161 జాతీయ రహదారి పక్కన గల సంత ధాభ హోటల్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు పిట్లం ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ఎస్సై కథనం మేరకు ధాబాలో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం సిట్టింగులు నడుపుతున్నారని వచ్చిన పక్కా సమాచారంతో ధాబా హోటల్‌పై దాడి చేసి తనిఖీ చేయగా మద్యం సిట్టింగులు కొనసాగిస్తున్నట్లు తెలియడంతో హోటల్ యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ధాబా హోటళ్ళలో మద్యం విక్రయాలు జరిపినా, మద్యం సిట్టింగులు నిర్వహించినా కేసులు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## వడ్డేపల్లిలో..
## నల్లపోచమ్మ పండుగ



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గ్రామపెద్దలు, గ్రామస్థులందరూ కలిసి ఆదివారం గ్రామదేవత నల్లపోచమ్మ పండుగను నిర్వహించారు. అమ్మవారి ఆలయం చుట్టూ బండ్లు(ట్రాక్టర్లు) తిప్పారు. గ్రామాన్ని, ప్రజలను, పాడి పంటలను చల్లంగ చూడుమంటూ అమ్మవారిని వారు వేడుకున్నారు. నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజాపండరి, సర్పంచు బొజ్జ అంజయ్య, ఉపసర్పంచు పోచయ్య, మాజీ ఎంపీటీసీ రాజారాం, వార్డు సమీర్, ముజీబ్, నాయకులు విఠల్‌రెడ్డి, రాములు, బాగారెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ
## నిలబెట్టుకుంటున్న సర్పంచ్

ప్రజాపక్షం/పెంచికల్ పేట్ : మండలంలో మొర్లిగూడ గ్రామంలో సర్పంచ్ వెంకటేష్ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీను అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.గ్రామానికి చెందిన ఆలం శుక్రు బాయ్ వృద్ధాప్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులకు సర్పంచ్ వెంకటేష్ తనవంతు సహాయంగా రూ.2100 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్ సేవా భావాన్ని అభినందించారు.గ్రామంలో ఎవరికైనా కష్టసమయంలో అండగా నిలుస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



# ఆన్‌లైన్ ఔషధాలతో ఆరోగ్య సమస్యలు

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : వైద్య నిపుణుల సలహాల ప్రకారం కాకుండా తెలిసి తెలియని అవగాహనతో ఆన్ లైన్ లో ఔషధాల (మెడిసిన్స్) కొనుగోలు ద్వారా ఉన్న సమస్యలు బాగుపడకపోగా, కొత్త ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని జిల్లా అధ్యక్షులు ఎం చంద్రశేఖర రావు, కార్యదర్శి తొగరి సుధాకర్ అన్నారు. ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మే 20వ తేదీన ఆలిండియా కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో ఒక్కరోజు బంద్ పిలిపిస్తున్నట్లు పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వం ఇఫార్మసీ తీసుకొచ్చిందని, దీని ద్వారా ఆన్లైన్ లో మెడిసిన్స్ సరఫరా చేశారని తెలిపారు. బడా కంపెనీలు అపోలో,మెడిప్లస్ వంటి సంస్థలను ప్రోత్సహిస్తూ అధిక డిస్కౌంట్ లు ఇస్తుందని ఆరోపించారు. ఫుడ్ ప్రొడక్ట్స్ డెలివరీ మాదిరి ఇతర రాష్ట్రాలలో ఆన్లైన్ ఔషధాల యాప్స్ లను ప్రోత్సహిస్తుందని అన్నారు. దీని ద్వారా వైద్యుల సూచనలు లేకుండా యాంటీబయాటిక్స్ వంటి మందులను కోర్సు ప్రకారం వాడకుండా ప్రజలు మరిన్ని ఆరోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారని అన్నారు.అంతేకాకుండా కొంతమంది యువత ఆన్లైన్ లో పదేపదే మత్తు ఇంజక్షన్, టాబ్లెట్స్ తెప్పించుకొని బానిసలుగా మారి ఆరోగ్యాలను మరింత పాడు చేసుకుంటున్నారని అన్నారు.ఆన్లైన్ ఔషధాల ద్వారా ప్రజల ఆరోగ్యాలు మరింత చెడిపోవడంతో పాటు,దేశవ్యాప్తంగా ఉన్న 14.50 లక్షల కెమిస్ట్ లు, వారి





కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను పలుమార్లు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయినప్పటికీ, పెడచెవిన పెట్టిందని అన్నారు. నిరసనగా ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మే 20న బంద్ పిలిపిస్తున్నట్లు పేర్కొన్నారు.బందు రోజున ప్రజలకు అత్యవసర మందుల కోసం ఇబ్బందులు కలగకుండా రెండు, మూడు షాపులను తెరిచి ఉంచుతామని, 98499108736, 9866223544, 9247393239, 9849705756 ఈ సెల్ నెంబర్లకు ఫోన్ చేస్తే సేవలను అందిస్తామని పేర్కొన్నారు. కెమిస్ట్ల సమస్యలను అర్థం చేసుకొని సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జి రాజేంద్రప్రసాద్, కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి,సమ్మయ్య, రమణారెడ్డి,రవీందర్, వెంకటేష్,తిరుపతి,రమేష్,రాజకుమార్ పాల్గొన్నారు.

## మాలిని గ్రామంలో 200 మందికి నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాపక్షం /కాగజ్‌నగర్ : జిల్లా ఎస్పి నితిక పంత్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "పోలీసులు మీకోసం" కార్యక్రమంలో భాగంగా మాలిని గ్రామంలో 200 మంది గ్రామస్తులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఆదివారం కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాలిని గ్రామంలో రాబిన్ హుడ్ ఆర్మీ ఇంటర్నేషనల్ ఎన్జీవో సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగజ్‌నగర్ రూరల్ సిఐ కుమారస్వామి గ్రామస్తులకు ఒక్కొక్కరికి 5 కిలోల బియ్యం, 2 కిలోల గోధుమపిండి, 2 కిలోల పప్పు, ఒక కిలో ఉప్పు, మిర్చి పొడి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం కీలకమని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే



పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, ఉపాధి, మంచి భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో కాగజ్‌నగర్ రూరల్ ఎస్సై సందీప్ కుమార్, పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎద్దు దొంగతనం ఘటనలో నిందితులపై చర్యలు

ప్రజాపక్షం/వాంకిడి : వాంకిడి మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన మహాత్మా బాపూరావు తనకు జరిగిన ఎద్దు దొంగతనం ఘటనపై ఆవేదన వ్యక్తం చేస్తూ నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతున్నారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం, తనకు చెందిన ఎద్దు గత నెల ఏప్రిల్ 18వ తేదీన అకస్మాత్తుగా కనిపించకుండా పోయింది.కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థుల సహాయంతో వారం రోజుల పాటు వాంకిడి మండలంలోని పలు గ్రామాల్లో వెతికినా ఎద్దు ఆచూకీ లభించలేదన్నారు.ఎద్దు కోసం తీవ్రంగా వెతుకుతున్న సమయంలో 23042026న జైనూర్‌లో నిర్వహించే ఎద్దుల మార్కెట్‌కు వెళ్లగా అక్కడ తన ఎద్దు కనిపించిందని మహాత్మా ధర్మ తెలిపారు. వెంటనే ఆ ఎద్దును అక్కడికి ఎవరు తీసుకువచ్చారనే విషయంపై ఆరా తీయగా, ఇందాని గ్రామానికే చెందిన గుర్నులే సోమా.తండ్రి మాయ అతని భార్య తరబాయి,అలాగే కావుడే శంకర్ తండ్రి ధమా అనే ముగ్గురు వ్యక్తులు ఎద్దును దొంగతనం చేసి మార్కెట్‌కు తీసుకువచ్చినట్లు తెలిసిందని ఆరోపించారు.ఈ ఘటనపై వెంటనే వాంకిడి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశానని,పోలీసులు స్పందించి తన ఎద్దును తిరిగి తనకు అప్పగించారని ఆయన చెప్పారు. అయితే ఎద్దు దొంగతనానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయలేదని బాధితుడు వాపోయారు, ఆధారాలు ఉన్నప్పటికీ నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటనలు గ్రామీణ ప్రాంతాల్లో రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, పశువులే జీవనాధారంగా ఉన్న కుటుంబాలకు ఇది పెద్ద నష్టం అని మహాత్మా ధర్మా అన్నారు. తనకు న్యాయం చేయాలని,బాధ్యులపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆయన కోరారు.

## పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న డైరెక్టర్

ప్రజాపక్షం/పెంచికలపేట్ : పెంచికలపేట్ మండలంలోని గొంట్లపేట్ గ్రామంలో నూతనంగా ప్రతిష్ఠించిన పోతరాజుల, పోచమ్మ అమ్మవారిని మంచిర్యాల జిల్లా కు చెందిన ఎస్‌కేజీ సంఘ్ డైరెక్టర్ ఎన్.పి హేమతేజ ఆదివారం అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు,పూలు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు నిర్వహించి గ్రామ ప్రజల సంక్షేమన్ని కోరారు. పోచమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి తన వంతుగా ఐదు వేల రూపాయలు చెల్లించారు.అవసరమైన సామాగ్రి ఉపయోగానికి రాక్ బీర్వా ను అందజేస్తానని హేమతేజ తెలిపారు.రైతులకు బయోగ్యాస్ ఎస్ కేజీసంఘ్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారని వారి సేవాభావాన్ని అభినందించిన గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. సమాజ సేవతో పాటు ఆధ్యాత్మికపాల్గొంటూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. చంద్రు మహేశ్ చలం,హరీష్, పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/తలమడుగు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల బరంపూర్ గ్రామంలో 20082009 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం దేవాపూర్ ఎక్స్ రోడ్డు సమీపంలోని ఎంఎస్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 17 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాల గురించి ఎంతో గొప్పగా చెప్పూ, తమ పూర్వ అనుభవాలను, మధుర జ్ఞాపకాలను, అలాగే పాఠశాలలో చదువుకోవడం వల్ల తాము సమాజంలో ఎలాంటి గుర్తింపు పొందారో గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆనాటి పాఠశాల ఉపాధ్యాయులు మల్లయ్య, ఆకుల నారాయణ, ఆదినాథ్, సునీల్, శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల క్రమశిక్షణకు మారుపేరు కనుకనే పూర్వ విద్యార్థులందరూ నేడు ఉన్నత పదవుల్లో స్థిరపడ్డారని కొనియాడారు. అదేవిధంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసినందుకు అభినందిస్తూ, వారు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాలు విజయవంతం



ప్రజాపక్షం/మావల: అన్ని శాఖల సహకారంతో జిల్లాలో వారం రోజుల పాటు నిర్వహించిన విద్యా వారోత్సవాలు విజయవంతం అయ్యాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన " విద్యా విజయోత్సవం" ముగింపు వేడుకల్లో ఆయన అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో విద్యా ఫలితాలు మెరుగుపడాలంటే విద్యార్థులకు కనీసం 75 శాతం హాజరు ఉండేలా ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆదేశించారు. బడికి రాని విద్యార్థు ఇళ్లను సందర్శించి క్రమం తప్పకుండా వచ్చేలా చూడాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, కోడింగ్ వంటి సాంకేతిక విభాగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. వచ్చే విద్య సంవత్సరం నుండి పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, ఇంటర్ కాలేజీల్లో మిడ్ డే మీల్స్ ప్రారంభం కానున్నాయని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. అలాగే బాల కేంద్రం పుస్తక నిధి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గణేష్ జాదవ్, ఏఎంఓలు లక్ష్మణ్, అజయ్, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి అవసరాలకు బోరుబావి తవ్వకం

ప్రజాపక్షం/పిట్లం: పిట్లం మండలంలోని హస్నాపూర్ గ్రామంలో గ్రామస్థుల తాగునీటి అవసరాల నిమిత్తం బోరుబావి తవ్వకం చేపట్టినట్లు గ్రామ సర్పంచు గొల్ల లావణ్య భాస్కర్‌యాదవ్ తెలిపారు. గ్రామంలో ఈ వేసవికాలంలో తాగునీటి ఇబ్బంది నెలకొనడంతో నూతన బోరుబావి తవ్వకం చేపట్టి ప్రజలకు తాగునీర ఇబ్బందులను దూరం చేసినట్లు సర్పంచు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు లక్ష్మీ గోపాల్‌రెడ్డి, అఖిల్, అభిలాష్ పాల్గొన్నారు.



## నారగాని రాజేష్‌కు అండగా ఉంటాం

**ప్రజాపక్షం /నడికూడ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిఆర్ఎస్ పార్టీ నడికూడ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు నారగని రా జేష్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తె లుసుకుని అధైర్యపడవద్దని రాజేష్‌కు భరోసా కల్పించిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి,సమన్వయ కమిటీ సభ్యులు,నందికొండ జ యపాల్ రెడ్డి,సుధాటి వెంకటేశ్వరరావు,నడికూ డ గ్రామ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు, బి ఆర్ఎస్వి మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్ ,బిఆర్ఎస్ గ్రామ నాయకులు శ్రీధర్ రావు, మోగిలి పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** గత నెల రోజులుగా మా ర్కెట్‌లో రైతులు మక్కలు, ధాన్యం పోసి ఇబ్బంది పడుతున్నారని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రవి కుమార్ అన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రానున్న రోజులలో రుతు పవనాల కారణంగా వర్షాలు కురిసినట్లయితే పంట మొత్తం నాశనం అవుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, సోమేశ్వర్, దేవరాజు, సంతోష్, చందు, శంకర్, కరుణాకర్, శ్రీ నివాస్, యాకయ్య, నాయకులు, పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ఉప్పుగ ల్ గ్రామంలో హిందూ ధర్మ సమ్మేళనం నిర్వహి ంచేందుకు ఘనపూర్, జఫర్ గడ్, చిల్పూర్ మ ండలాల ఇంచార్జి డా. అంబటి హేమంత్ రాజు, ప్రచారక్ ఎర్రం రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం హిందూ సమ్మేళన కమిటి ఎన్నుకోవడం జరిగిం ది. గౌరవ అధ్యక్షుడిగా కొడారి సాంబరాజు, అధ్యక్షుడిగా గడ్డం రాజు గౌడ్, గౌరవ మహిళా అధ్యక్షుడిగా కవిత రెడ్డి, గౌరవ ప్రధాన కార్యదర్శిగా యాట మధు, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణరెడ్డి, పెద్దిరెడ్డి, నరేష్, రాజు, ఉపాధ్యక్షుడిగా రవిచారి, సాంబరాజు, అనిల్, కార్యదర్శులు, మహిళా కార్యదర్శులుగా, కోశాధికారి గా, గౌరవ సభ్యులు, గౌరవ సలహాదారులుగా వెంకట రెడ్డి, ప్రదీప్, మహేశ్వర్లు ,వెంకటేశ్వర్లు, ఎన్నుకోవడం జరిగింది.

## కాకినాడ నుండి క్షేత్రానికి చేరుకోనున్న హంస వాహనం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమ తీరంలో నిర్వహించనున్న తెప్పోత్సవం భాగంగా ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో తయారైన హంస వాహనం మంగళవారం సాయంత్రం వరకు కాళేశ్వరం చేరుకోనుంది.

# తండ్రీకొడుకులు పదవులకే పరిమితమయ్యారు

### మంత్రి, ఎంపిలపై బిఆర్ఎస్ నేతల విమర్శలు

### రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**ప్రజాపక్షం/చెన్నూరు :** రైతుల సమస్యలను గాలికి వదిలి తండ్రీకొడుకులు పదవులు అనుభవించడానికే పరిమితమయ్యారని చెన్నూర్ పట్టణంలోని వ్యవసాయ గిడ్డంగుల సముదాయం వద్ద బీఆర్ఎస్ నేతలు చేపట్టిన ఆందోళనలో విమర్శించారు. గోడౌన్ వద్ద వరి ధాన్యం కొనుగోళ్లు దిగుమతుల్లో జరుగుతున్న ఆలస్యాన్ని నిరసిస్తూ ఆదివారం రోజున రైతులతోకలిసి వారు భారీ నిరసన చేపట్టారు. గత నాలుగు రోజులుగా లారీలు,ట్రాక్టర్లలో వరి ధాన్యాన్ని లోడ్ చేసుకుని దిగుమతి కోసం ఇక్కడే వేచి చూస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేయడంతో నాయకులు,అధికారుల అలసత్వం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని వారు మండిపడ్డారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,ఎంపీ గడ్డం వంశీ పదవులు అనుభవించడానికే పరిమితమయ్యారని రైతుల సమస్యలను పట్టించుకోవడంలో వారికి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు.బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేస్తున్న క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఇరువురి మధ్య స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. అధికారంలో ఉన్న మంత్రి చెబితే ఇక్కడికి వచ్చి మమ్మల్ని అడ్డుకుంటారా అంటూ బీఆర్ఎస్ శ్రేణులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి వివేక్ ఇప్పటికైనా తక్షణమే స్పందించి సకాలంలో ధాన్యం కొనుగోళ్లు జరిగేలా, వెనువెంటనే దిగుమతులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ వారు చేశారు.లేనిపక్షంలో రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు మూల రాజిరెడ్డి, అయిత సురేష్ రెడ్డి,దోమకొండ అనిల్ రేవెల్లి మహేష్,తుమ్మ రమేష్, మహేందర్, శంకర్, నయాబ్, బోగే భారతి,సురేష్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు ముగింపు



**ప్రజాపక్షం /కాగజ్‌నగర్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 17 వరకు ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయని తెలిపారు.యోగ, లైబ్రరీ పుస్తక ప్రదర్శన, వివిధ విభాగాలఫ్లెక్సీ ప్రదర్శనలు, ఆన్లైన్ ఎఐ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిర్పూర్ పేపర్ మిల్ జనరల్ మేనేజర్ గిరి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు అనేక విషయాలు నేర్చుకోవడం అభినందనీయమని, విద్యాభివృద్ధికి ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. కాలేజీ అభివృద్ధికి ఎస్పీఎం మిల్ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.వైస్ ప్రిన్సిపల్ డా లక్ష్మి నరసింహం మాట్లాడుతూ వారం రోజుల పాటు నిర్వహించిన కార్యక్రమాలు విద్యార్థులకు స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. ఎస్పీఎం మిల్లు కాలేజీ అభివృద్ధికి అందిస్తున్న సహాయ సహకారాలు అభినందనీయమని, భవిష్యత్‌లో కూడా కొనసాగించాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ముందు నిర్వహించిన ఎస్కేఈ డిగ్రీ కళాశాల స్థాపనలో కూడా ఎస్పీఎం సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలాశాల కోఆర్డినేటర్ శ్రీ దుర్గం జనార్ధన్,శారద,మిల్ సభ్యులు ముంజం రాజేశ్వర్, డా దేవేందర్, వెంకటేశ్వర్లు, రోజ్ మేరీ, కృష్ణవేణి, టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన‘ ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక’ వేడుకలు

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**తెలంగాణ ప్రభుత్వము మరియు కమిషనర్ ఆఫ్ కాలేజియెట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు, ఏటూరునాగారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఏడు రోజులుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన ‘ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక వేడుకలు తెలంగాణ ప్రభుత్వము మరియు కమిషనర్ ఆఫ్ కాలేజియెట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు, ఏటూరునాగారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత ఏడు రోజులుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ఆదివారంతో ఘనంగా ముగిశాయి. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ ముగింపు వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి, బహుమతులు సాధించిన కళాశాల విద్యార్థులను అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది. విజేతలైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ అద్భుతమైన పాటలు మరియు నృత్యాలతో సభికులందరినీ ఎంతగానో ఉత్తేజపరిచారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా, సమాజ ప్రగతిలో విద్యార్థుల పాత్రను వివరిస్తూ గత వారం రోజులుగా వివిధ అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. ఈ ముగింపు వేడుకల్లో కళాశాల అధ్యాపకులు కల్చరల్ కమిటీ కన్వీనర్ కె.రమేష్, డా॥ పి.జ్యోతి, కనీస్ ఫాతిమా, పి.జీవవేణి, జి.రాజశేఖర్, ఎమ్.శ్రీధర్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ ముగింపు వేడుకలు ఎంతో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి, బహుమతులు సాధించిన కళాశాల విద్యార్థులను అధ్యాపక బృందం ఘనంగా సన్మానించింది.విజేతలైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కళాశాలకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు. కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ అద్భుతమైన పాటలు మరియు నృత్యాలతో సభికులందరినీ ఎంతగానో ఉత్తేజపరిచారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా, సమాజ ప్రగతిలో విద్యార్థుల పాత్రను వివరిస్తూ గత వారం రోజులుగా వివిధ అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల వర్గాలు తెలిపాయి. కళాశాల అధ్యాపకులు కల్చరల్ కమిటీ కన్వీనర్ కె.రమేష్, డా॥ పి.జ్యోతి, కనీస్ ఫాతిమా, పి.జీవవేణి, జి.రాజశేఖర్, ఎమ్.శ్రీధర్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాకతీయ మెడికల్ కాలేజ్ వరంగల్‌కు 36 మంది దేహాదాన హామీ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ ఉమ్మడి జిల్లాలోని 36 మంది తమ కుటుంబ సభ్యుల సహకారంతో శరీర దానం చేపిస్తామని అంగీకారం తెలుపుతూ తమ దేహదాన హామీ పత్రాలను తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ద్వారా కెఎంసి వరంగల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యకు, అనాటమి విభాగాధిపతి డాక్టర్ శశికాంతకు అందించారు. వారు 36 మంది అంగీకార శరీర దాతలను అభినందిస్తూ విల్ బాడీ డొనేషన్ సర్టిఫికేట్స్ అసోసియేషన్ సభ్యుల ద్వారా ఇచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ అంగీకార పత్రాలు ఇవ్వడం ద్వారా కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అంగీకార దాతల కోరిక మేరకు మరణానంతరం దేహదానం తప్పక చేస్తారని నమ్మకం కుదురుతుంది. అమరిన్ని వివరాల కోసం 8790548706, 949 0133650 సెల్ నెంబర్లను సంప్రదించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షురాలు పద్మ, వరంగల్ జిల్లా అధ్యక్షులు కె మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు పి వేణు, అనాటమి సిబ్బంది ప్రేమ్ కుమార్, యాదగిరి, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## 18 నుంచి యువజన వారోత్సవాలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా జిల్లాలో ఈ నెల 18 నుంచి 23 వరకు యువజన వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడలు శాఖ అధికారి చిర్ర రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న ఫిట్ అండ్ ఆక్టివ్ తెలంగాణ మారథాన్ అండ్ ఫిసికల్ లీటరసీ జిల్లా స్థాయి, ప్రతి మండల స్థాయి లో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా స్థాయి లో మారథాన్ హనుమాన్ టెంపుల్ నుండి అంబేద్కర్ స్టేడియం వరకు ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. అదే విధంగా నిర్వహించే వివిద కార్యక్రమాలకు అధిక సంఖ్య లో క్రీడ కారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువతి యువకులు, పాల్గొనాలని కోరారు.

## సైబర్ నేరాలపై అవగాహనతో మోసాలకు చెక్: పసర ఎస్ఐ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**సైబర్ నేరాలను ఎదుర్కోవడం చాలా సులభమని సరైన అవగాహన ఉంటే మోసగాళ్ల బారిన పడే అవకాశం ఉండదు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తమ కుటుంబ సభ్యులు మరియు సన్నిహితులకు కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని పసర ఎస్ఐ తాజుద్దీన్ సూచించారు బ్యాంకు అధికారులు ఎప్పుడూ ఫోన్ ద్వారా ఓటిపి పిన్ సివివి వంటి వివరాలు అడగరు అని తెలియని లింకులపై క్లిక్ చేయడం ఏపికె ఫైల్స్ డౌన్‌లోడ్ చేయడం ప్రమాదకరం అని ఆన్‌లైన్ మోసాలు ఫేక్ లింకులు నకిలీ కాల్స్ వంటి వాటిపై జాగ్రత్తగా ఉండాలని తెలిపారు అనుమానాస్పద కాల్స్ సందేశాలకు స్పందించకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండలం లోని కర్లపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క అదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల ఆశోక్ సూచనలతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన పనులను యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింత క్రాంతి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా చింత క్రాంతి మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు గ్రామంలో మహిళా సమాఖ్య భవనం నిర్మాణానికి సహకరించిన మంత్రి సీతక్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఈక అప్పయ్య సర్పంచ్ విజయ బాలరాజు ఉపసర్పంచ్ హుసేన్ నాయకులు సమ్మయ్య రాంబాబు ప్రవీణ్ మల్లేష్ మహిళలు గ్రామ ప్రజలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.